05ATP27_05ATP27.qxd 12-01-2023 PM 10:39 Page 1



# జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

**-హాజరైన ఎంపీపీ చందా చంద్రమ్మ, సర్పంచ్ మీనుగ లలిత**



భోగి మంటల వద్ద నృత్యం చేస్తున్న మహిళలు

**ఉరవకొండ, జనవరి 12 ప్రభాత వార్త :** పట్టణంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం ఆవరణంలో జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ చందా చంద్రమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, నిస్వార్థ వ్యవస్థా పకులు వెంకట్, శ్రీవాణి, జై కిసాన్ ఫౌండేషన్ ప్రతినిధి రజనికుమారి, నిత్య యోగ శిక్షకులు చంద్రశేఖర్, వరలక్ష్మి దంపతులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఎర్పాటు చేసిన బొమ్మల కొలువును తిలకించి బోగి మంటల వద్ద నృత్యాలు చేసిన మహిళలు, రంగురంగుల ముగ్గులు వేసి ఆవుపేడతో గొబ్బెల్లు పెట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అందమైన రంగవల్లులతో మహిళలు

# హంద్రీనీవా కాలువలో గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం

**-ఉరవకొండలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత**

**ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం ఇంద్రావతి సమీపంలోని హంద్రీనీవా కాలువలో దూకి గల్లంతైన మోపిడి గ్రామానికి చెందిన వివాహిత మహిళ బోయ జ్యోతి (47) మృతదేహం రాకెట్ల గ్రామ సమీపంలో గురువారం బయటపడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతురాలికి భర్త సుంకన్న, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. జ్యోతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోందని అందుకే జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకొందని పోలీసులు తెలిపారు.



హంద్రీనీవా కాలువలోకి దూకి మృతి చెందిన బోయ జ్యోతి. ఇఇన్‌సెట్‌లో జ్యోతి (ఫైల్‌ఫోటో)

# వివేకానందుడి బోధనలు స్ఫూర్తిదాయకం



వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ముట్టవర్తిటౌన్, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన అందించిన బోధనలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఆయన పర్యటించి విలువలతో కూడిన సమాజం కోసం పరితపించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బళ్ళారి సుధాకర్, రాకేష్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానందుని జయంతి వేడుకలు

**ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ఎన్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయుర్ ఆధ్వర్యంలో ప్రముఖ అధ్యాత్మికవేత్త స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయుర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎంపీపీ చందా చంద్రమ్మ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్వామి వివేకానందుడు చెప్పిన సూక్తులు గూర్చి 'వివేక ప్రవచనం' పోస్టర్ ప్రజంటేషన్, స్వామి యొక్క జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు, స్వామి వివేకానందుని వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మల్లేష్‌బాబు, యశ్వంత్, మంజునాథ్‌లకు యూత్ ఐకాన్ అవార్డులు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గీత ప్రచారక్ దివాకర్, ఉపాధ్యాయులు గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరన్న, ఉపాధ్యాయులు శ్రీవాణి, రజనీకుమారి, శ్రీనివాసులు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చందా చంద్రమ్మ



విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న దృశ్యం

# అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త** మండలంలోని వల్లిపల్లి గ్రామంలో జంగంబోవు చౌడమ్మ జాతీయ అన్నదాన కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు సూచన మేరకు చంద్రన్న స్ఫూర్తితో ఉన్నం రూ.10వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, కన్న, రామ్మూర్తి, బసవరాజు పాల్గొన్నారు.

# వివేకానందుని స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**



స్వామి వివేకానంద జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త**

పట్టణంలోని ఉన్నం క్యాంపు కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ అర్జీ శివశంకర్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, డివన్ మూర్తి, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, ఐదుకల్లు భాస్కర్, యర్రంపల్లి సత్తి, దాసరి గోపి, మల్లికార్జున, లావణ్యకుమార్, గోళ్లరాము, ములకనూరు జయరాములు, హరిజన తిమ్మరాయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి ఆర్డిఓ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

**- జగనన్న ఇళ్ల నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్**

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త**



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

కళ్యాణదుర్గంపట్టణంలో నేడు భారత కమ్యునిస్టు పార్టీ (మార్కిస్టు) ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం ఏఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్దయర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధజలో జగనన్న ఇళ్లు 8789 మంజూరు అయినాయని, అందులో 1079 మాత్రమే నిర్మాణాలు పూర్తి అయినాయని, ఇందులో కళ్యాణదుర్గం నియోజకవర్గంకు 3533 జగనన్న ఇళ్లు మంజూరు కాగా అందులో కేవలం 379 మాత్రమే పూర్తి అయినట్లు తెలిపారు. దాదాపు మూడున్నర సంవత్సరాలు కావస్తున్నా ఎందుకు జగనన్న ఇళ్ల నిర్మాణానికి అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఇళ్ల నిరార్మణాలను నిర్మించుకోవడానికి ప్రధాన సమస్యలు జగనన్న కాలనీలు పట్టణానికి దూరంగా రాజకీయ నాయకుల వారి ఆస్తుల విలువ పెంచుకోడాని దూర ప్రాంతాలలో ఇంటి పట్టాలను ఇవ్వడం, అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా డబ్బులు ఇవ్వకపోవడం ముఖ్య కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, మల్లికార్జున, సీనియర్ నాయకులు నాగరాజు, రంగనాథ్, సిఐటియు నాయకులు ప్రభాకర్, రాము, అశోక్, రామచంద్ర, పరుశురామ్, ఈశ్వర్, సిద్దప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు విక్రమ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేపల పెంపకానికి చెరువు వేలం

**గుడిబండ, జనవరి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలోన చెరువులోచేపల పెంపకానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలం పాటలో పాల్గొనే వారు పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయితీ వారు నిర్ణయించిన 5వేల రూపాయలు ధరావత్తు చెల్లించి పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహజంచబడుతుందని కావున అర్హులైన ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

# తేదేపా కార్యకర్త ఇంటి స్థలంలో చెట్ల తొలగింపు



చెట్లను తొలగించడానికి ముందు



చెట్లను తొలగించిన తర్వాత

**గుడిబండ, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని కొంకల్లు గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్త హనుమంతరాయప్ప ఇంటి స్థలంలో ఉన్న చెట్లను దౌర్జన్యంగా తొలగించారు. ఈసందర్భంగా బాధితుడు హనుమంతరాయప్ప మాట్లాడుతూ.. నేను తెలుగు దేశం పార్టీ కార్యకర్త అయినందు వల్లమండల అధికారుల అండదండలతో గ్రామంలోని వైసీపీ నాయకులు మా ఇంటి స్థలంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పెంచుకున్న చెట్లను నిర్ధాక్షిణ్యంగా తొలగించారని వాపోయారు. ఈ సందర్భంగా తహాశీల్దారు నాగభూషణంను వివరణ కోరగా ప్రజల అవసరార్థం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లామని కానీ హనుమంతరాయప్ప అడ్డు పడటంతో అక్కడి నుంచి వెనుతిరిగామని కానీ ఆ చెట్ల తొలగింపులో మా ప్రమేయం ఏమీ లేదంటూ తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా పెంచుకున్న చెట్లను తొలగించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పొలం తగాదాలో ఇరు కుటుంబాలు ఘర్షణ...

**- గాయపడ్డామంటూ ఇరు కుటుంబాలు ఆసుపత్రికి చేరిక...**

**- సంఘటనపై ఇరు కేసుల నమోదుతో విచారణ చేపట్టిన కసాపురం పోలీసులు**



అపస్మారకస్థితిలో ఆసుపత్రికి చేరిన వంశీ.



ఆసుపత్రిలో వివరాలను వెల్లడిస్తున్న వంశీ తల్లి,భార్య పద్మజ

**గుంతకల్లు, జనవరి 12 ప్రభాతవార్త :** మండలపరిధిలోని దోనలండికి గ్రామంలో గురువారం పొలం తగాదా విషయంలో ఇరు కుటుంబాల సభ్యులు ఘర్షణకు దిగి గాయపడ్డామంటూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చేరిన వైనం చోటుచేసుకుంది. కాగా గ్రామంలోని పొలంలో చోటుచేసుకున్న ఇరు దాయాదుల కుటుంబాల ఘర్షణతో దాడికి పాల్పడిన వైనంలో ప్రథమంగా ఆసుపత్రికి ఆటోలో జిలకర వంశీ అనే యువకుడు అపస్మారక స్థితిలో చేరగా అతని తల్లి, భార్య పద్మజ తదితరులు చేరుకున్నారు. తదుపరి ద్విచక్రవాహనాలలో వారి దాయాది కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకోవడం కొసమెరుపు, ఇదిలా ఉండగా వంశీ భార్య తెలిపిన వివరాల మేరకు... తమ పొలం పనుల నిమిత్తం వెళ్లిన భర్త ఒంటరిగా ఉన్నట్లు గుర్తించిన దాయాది కుటుంబ సభ్యులు అన్న పాండు,భార్య లక్ష్మి, సోదరుడు విష్ణు, వారి తల్లి వరాలమ్మతో పాటు చిన్నాన్న కిష్టప్పలు మూకుమ్మడిగా పథకం ప్రకారం ఘర్షణకు దిగి దాడి చేస్తూ రాళ్లలోకి తోసి విచక్షణారహితంగా చితకబాదుతూ హత్యాయత్నంకు పాల్పడ్డారన్నారు. తనకు సమాచారం అందడంతో ఇంటి వద్ద నుండి తన అత్తమ్మతో కలిసి తన భర్తను వారి నుండి రక్షించుకునేందుకు యత్నిస్తుండగా తనను కూడా మహిళ అన్న విచక్షణ కోల్పోతూ పాండు మానవత్వం విస్మయం తీరుగా దాడి చేయగా మరింత దయాదాక్షిణ్యాలను కోల్పోతూ ఆ కుటుంబ సభ్యులు తన పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ చితకబాదారన్నారు. తన భర్త అపస్మారక స్థితికి చేరుకోగానే మీరు ఎలాంటి కేసులు పెట్టినా పోలీసులు తమను ఏమి చేయరంటూ కేకలతో అక్కడ నుండి వారు పరారయ్యారన్నారు. గతంలో కూడా వంశీ పట్ల దాడి చేసిన సందర్భం ఉందని, నాడు కేసు నమోదు కాగా పోలీసుల సమక్ష్యంలో రాజీ చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే దాయాది కుటుంబ సభ్యులు కూడా నాటకీయ పరిణామంగా గాయపడినట్లు ఆసుపత్రికి చేరుకోవడం గమనార్హం. కాగా ఇరు కుటుంబాల సభ్యులు ఆసుపత్రిలో కూడా ఒకరిపై ఒకరు నోటి దురుసు ప్రవర్తన గావించగా ఆసుపత్రి సిబ్బంది వారిరువురిని గద్దిస్తూ తమదైనశైలిలో మందలించారు. సంఘటనపై వారిరువురి కుటుంబ సభ్యులచే వాంగ్మూలంగా ఫిర్యాదును సేకరించి కేసుల నమోదుతో విచారణ చేపట్టారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయంతం చేద్దాం

**-సన్నాహక సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జీ ఎ.ఓంకార్**



పోలీసులతో సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న జడ్జీ ఎ.ఓంకార్

**ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 11న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దామని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ ఎ.ఓంకార్ సూచించారు. పట్టణంలోని స్థానిక కోర్టులో గురువారం ఆయన లోక్ అదాలత్ సన్నాహక సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు ఎక్కువ పరిష్కారం అయ్యేలా అందరూ చొరవ చూపాలని కక్షిదారులను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్, రూరల్ సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్, సెబ్ సీఐ బి.మారుతీరావు, సర్కిల్‌లోని ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్బంధాలను వ్యతిరేకించండి- సిపిఎం



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త**

అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, నిరుద్యోగ సమస్యల మీద శాంతి దీక్ష చేయడానికి టవర్‌క్లాక్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం దగ్గరకు బయల్దేరి పోతుల నాగరాజును హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి ఖండించారు. గురువారం పత్రికా విలేకర్లుతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులపైన రాజకీయ పార్టీ నాయకులపైన, ప్రజా సంఘాలపైన, మేధావులపైన దారుణంగా నిర్బంధాలకు పాల్పడుతుందని, తమకు వ్యతిరేకంగా ఎవరైనా విమర్శిస్తే సహించలేకుండా ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం దుర్మార్గంగా జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చి నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేసిందని విమర్శించారు. పోతుల నాగరాజును వారి ఇంటి నుంచి అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌కి తీసుకొని రావడంతో సిపిఎం పార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి పోతుల నాగరాజును కలిసి పరామర్శించడం జరిగింది. సీపీఎం పార్టీ నగర నాయకులు వలీ, ప్రకాష్, మసూద్, బాబు, ఇస్మాయిల్, శివ,ఎన్టీఆర్ శ్రునా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సూర్యచంద్ర, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు ఇవ్వకుండా సర్దుబాటు చేయడం అన్యాయం- ఫోర్టో

**అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త**

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించకుండా నామమాత్రపు అలవెన్స్‌తో ఉన్నత పాఠశాలలో సర్దుబాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ఫోర్టో చైర్మన్ కె.హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ సామల సింహాచలం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో విలీన ప్రక్రియ తర్వాత సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందన్నారు. దీని కారణంగా విద్యా బోధన కొండుపడిందని, పలు చోట్ల ఒక సబ్జెక్టు ఉపాధ్యాయుడు అదనంగా మరో సబ్జెక్టును కూడా బోదిస్తున్నాడని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 5809 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగాఉన్నాయని, అర్హులైన ఎస్జీటిలకు పదోన్నతులు కల్పించడం ద్వారా వీటిని భర్తీ చేయాల్సింది పోయి కొత్తగా సర్దుబాటు పేరుతో వెట్టి చాకిరి చేయిస్తామనడం దారుణమన్నారు.

# జిఓ 1ని తక్షణం రద్దు చయాలి

**- చట్టాన్ని జీవోగా విడుదలచేసిన నియంత సీఎం జగన్**

**- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి**




నిరసన తెలియజేస్తున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో :** ప్రజా ఉద్యమా లను అనచివేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్1 ని వెంటనే రద్దు చేయాలని ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్దయర్శి రాజారెడ్డి డిమాండ్ చేశ్వారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా సమితి నాయకులు నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా జీవో నెంబర్ వన్ ప్రతులను చించి వేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ.. బ్రిటీష్ ప్రభుత్వం స్వాతంత్ర్య ఉద్యమాన్ని అనచివేయడానకి తీసుకువచ్చిన 1861 పోలీసు యాక్టులోని సెక్షన్ 30ని ప్రస్తుత ఏపి ప్రభుత్వం జిఓ నెంబర్ 1గా విడుదల చేసిందని మండి పడ్డారు. కార్మిక, కర్షక, ప్రజా సంఘాల ఉద్యమాలను అనచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు అవలంభిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్దయర్శి రాజు, ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, ఆటోయూనియన్ నాయకులు రమేష్, కృష్ణానాయక్, నాగేంద్ర, దాదు, హమాలి యూనియన్ నాయకులు అక్బర్, బాబు, మున్సిపల్ యూనియన్ నాయకులు వేణు, శివకృష్ణ, మెడికల్ యూనియన్‌నాయకులు మంజులా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలి



జెఏసి జిల్లా చైర్మెన్ కె.విజయ్

**అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త :** ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఉమ్మడి సమగ్రశిక్ష ఉద్యోగుల జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా చైర్మెన్ కె.విజయ్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో కెజిబివిలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంఆర్, సైట్ ఇంజనీర్లు, భవిత సెంటర్ ఆయాలు, ఐఈఆర్‌టిలు, సిఆర్‌పిలు, పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్లు, జిల్లా డిపివో ఆఫీసు సిబ్బంది ఇలా దాదాపు 2500 మంది కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం పద్ధతిలో పనిచేస్తున్నారన్నారు. వీరికి నెలకు రూ.12 వేలు నుంచి 27 వేలు చెల్లిస్తున్నారని, అనంతపురం జిల్లా ఉద్యోగులకు నవంబర్, డిసెంబర్ నెల వేతనాలు వచ్చాయని, శ్రీ సత్యసాయి జిల్లా కేజీబీవీ టీచింగ్-నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఇప్పటికీ వేతనాలు రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 13 ఉమ్మడి జిల్లాలకు బడ్జెట్‌ను మంజూరు చేస్తుందని, ఆ బడ్జెట్‌ను ఏపిసి ద్వారా కలెక్టర్ మంజూరు చేస్తారన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలుగా విభజన చేసి బడ్జెట్ విషయంలో గందరగోళం సృష్టించిందన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వలన పలు టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయని, అందువలన ఉద్యోగులకు వేతనాలు రావడం లేదన్నారు. సంక్రాంతికి జీతాలు అందకపోతే పండగ పూట చిరు ఉద్యోగులు వస్తులు ఉండాల్సిందేనన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెల నెల వేతనాలు, ఫెస్టివల్ అలవెన్సులు కూడా చెలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులు అందరికితో కలిసి పెద్ద ఎత్తున ఎస్పీడీ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీఅభ్యర్థికి ఎస్ఏఏపి మద్దతు



మద్దతు తెలియజేస్తున్న నాయకులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త :**

పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ మద్దతు ప్రకటించినట్లు ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి గోవిందప్ప, ఉపాధ్యక్షులు శివ శంకరయ్య, జిల్లా అధ్యక్షులు శివ శంకర్, ప్రధాన కార్యదర్శి జి.లింగమూర్తి, నాయకులు నాగరాజు, లాలెప్ప, పవన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# టీచర్ల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రికి వినతి



సిఎంకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కె.ఓబుళపతి

**అనంతపురం న్యూటౌన్, జనవరి 12 ప్రభాతవార్త**

వైయస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మర ఓబుళపతి గురువారం తాడేపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహాన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశాసి పొంగల్, మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన, చారిత్రాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల నిరుపేదల పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, రాజంపేట ఎంపి పి.వి.మిధున్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌లను కూడా మద్యాదపూర్వకంగా కలిసి పొంగల్, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెరువులు వేలం


వేలం నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, జనవరి 12 ప్రభాతవార్త : మండల పరిధి లోని పి.బ్యాడిగెర చెరువును చేపల పెంపకానికి వేలం వేసినట్లు ఈఓఆర్డి పద్మ పంచాయితీ కార్యదర్శి ఫణికుమార్ తెలిపారు. పి.బ్యాడిగెర చెరువులో చేపల పెంపకానికి లోకేష్ అనే వ్యక్తి 1.10 లక్షలకు వేలం దక్కించుకోగా, వడగుంటన పల్లి చెరువును లింరాజు 71వేలకు, కెంకెర చెరువును కృష్ణమూర్తి 58వేలకు వేలం దక్కించు కున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ వేలం పాట కార్యక్రమంలో సర్పంచులు నర్సన్న, రామకృష్ణప్ప పాల్గొన్నారు. వేలం పాట అనంతరం పాట దక్కించుకున్న వారు ఆ నగదును త్వరగా జమా చేయాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే రాష్ట్రాభివృద్ధి

### - ఎమ్మెల్యే వెంకటరమణప్ప


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పావగడ, జనవరి 12 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను కూడా ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే వెంకటరమణప్ప తెలిపారు. గురువారం సాయిరాం మందిరంలో ఏర్పాటు చేసిన బ్లాక్ కాంగ్రెస్ రూరల్ నూతన అధ్యక్షుని పదగ్రహణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు సముచిత స్థానాన్ని కల్పించిందన్నారు. పావగడ నియోజకవర్గంలో జెడిఎస్ పార్టీ ఇంత వరకు మాదిగ సామాజిక వర్గానికి ఏఏ పదవులు కట్టబెట్టారో చూపించాలన్నారు. సిద్దరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తుంగభద్ర యోజనకు 2300 కోట్లు మంజూరు చేశారని భద్రమేల్దండే, నాగలమడక డ్యాం, రైల్వే తదతర శాశ్వత పనులు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. అంతేగాక అనేక కోట్ల రూపాయలతో రోడ్డు పనులు కూడా చేసినట్లు తెలిపారు. జెడిఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎక్కడైనా ఒక్క రోడ్డు వేశారో చూపించమని సవాల్ విసిరారు. 22 కోట్లతో హాస్టల్ భవనం నిర్మాణాలను చేపడుతుంటే మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప అడ్డు తగిలారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిసిఇస బ్యాంక్ డైరెక్టర్ టిఎన్.నరసింహయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధేష్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రామాంజినప్ప, మాజీ జిల్లా పంచాయితీ మెంబర్ హెచ్.వి.వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు గుర్రప్ప, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13న మధూడి చెరువు వేలం

అగళి, జనవరి 12 ప్రభాతవార్త : 13వ తేది శుక్రవారం 11 గంటలకు మధూడి చెరువులో చేపల పెంపకానికి బహిరంగ వేలం వేయనున్నట్లు ఈఓఆర్డి పద్మ, కార్యదర్శి ఫణికుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనే పాట దారులు 5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షునిగా విరుపసముద్రం రామాంజినప్ప నియామకం


నూతనంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రామాంజినప్ప

పావగడ, జనవరి 12 ప్రభాతవార్త : పామిడి తాలూకా బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షునిగా మాజీ టిపిఎస్ అధ్యక్షులు విరుపసముద్రం రామాంజినప్పను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించి నందుకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించిందన్నారు. పావగడ నియోజకవర్గంలో 2023లో జరిగే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణప్ప, డిసిసి బ్యాంకు డైరెక్టర్ టి.ఎన్.నరసింహయ్య, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు సుధేష్‌బాబు, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ మాజీ అధ్యక్షులు హెచ్.వి.వెంకటేష్, పావగడ మున్సిపాలిటీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, కౌన్సిలర్లు, రాజేష్, టెంకాయల రవి, కాంగ్రెస్ నాయకులు ప్రమోద్, విశ్వనాథ్, కోళ్ల బాలాజీ, సుమఅనిల్, ఉషారాణి తదితరులు రామాంజినప్పను సన్మానించారు.

## రొప్పం గ్రామ పంచాయితీలో కబ్జాకు గురైన సీఏ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### - మాజీ అధ్యక్షులు ఓ.రామాంజినేయ డిమాండ్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామాంజినేయ

పావగడ, జనవరి 12 ప్రభాతవార్త : రొప్పం గ్రామ పంచాయితీలో బలవంతంగా అధికారాన్ని దుర్వినియోగం చేసుకుని సిఏ సైట్లను ఆక్రమించుకుని బిల్డింగ్‌లను నిర్మించారని వాటిని ప్రభుత్వం వశపరు చుకోవాలని రొప్పం గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షులు ఓ.రామాంజినేయ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. లే అవుట్‌లోని సిఏ సైట్‌లను ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థలకు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తే వాటి కోసం గ్రామ పంచాయితీలో దరఖాస్తు చేసుకోవాలని దానిని సామాన్య సభలో చర్చించి తీర్మానించిన తర్వాత తాలూకా పంచాయితీకి సిఫార్సు చేయాలని అక్కడ సామాన్య సభలో చర్చించి జిల్లా పంచాయితీకి సిఫార్సు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా పంచాయితీ సామాన్య సభలో చర్చించి డిసికి అప్రూవల్‌కు పంపాలని డిసి వాటిని పరిశీలించి మంజూరు చేయాల్సి ఉంటుందన్నారు. అధికారులు వీటన్నింటినీ లెక్క చేయకుండా సిఏ సైట్లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పారని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు కూడా వీటిని పట్టించుకోలేదన్నారు. 15వ హణకాసులో సిఏ సైట్లలో నిర్మించే భవనాలకు గ్రాంట్ మజంఊరు చేయకూడదని ఆర్డర్స్ ఉన్న అధికారులు వాటిని లెక్క చేయకుండా శ్రీపాద లే అవుట్‌లోని సిఏ సైట్‌లో నిర్మించే భవనానికి గ్రాంట్ మంజూరు చేసి అధికారులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఫిబ్రవరి 2వ తేది అధికారులు తనిఖీలు నిర్వహించి ఇంత వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. త్వరలోనే ఆ భవనాన్ని ప్రభుత్వం వశ పరుచుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు తాలూక పంచాయితీ మాజీ అధ్యక్షులు సొగడు వెంకటేష్, రొప్పం గ్రామ పంచాయితీ అధ్యక్షురాలు గీతము అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ భవనాన్ని ప్రభుత్వం వశపరుచుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాలూకా పంచాయితీ సమితి కార్యాలయం ఎదుట ధర్నా సత్యాగ్రహం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ మెంబర్ శంకర్‌నాయక్, మాజీ మెంబర్ రంగప్పలు ఉన్నారు.

## విహార యాత్రలో విషాదం..!

### -పెన్నహోబిళం జలపాతంలో కాలుజారిపడి 14 ఏళ్ళ బాలిక మృతి


పెన్నహోబిళం నీటి ప్రవాహంలో కాలుజారిపడి మృతి చెందిన బాలికల మహిత


తల్లి హిమబిందు, చెల్లెలు కావ్యతో కలిసి మహిత జలపాలతవద్ద తీసుకున్న సెల్ఫీ

ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త : అప్పటిదాకా అందరితో కలిసి జలపాతాల వద్ద మొబైల్ ఫోన్లో సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో సంతోషంగా గడిపిన ఆ బాలికను మృత్యువు వెంటాడింది. కళ్లుమూసి తెరిచేలోగా కాలుజారి నీటి ప్రవాహం లోపడి మహిత (14) మృతి చెందింది. విహారంలో విషాదాన్ని నింపిన ఈ హృదయవిధారక ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే...గుంతకల్లుకు చెందిన హిమబిందు, చవ్వా గోపాలక్రిష్ణారెడ్డి దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు మహిత, కావ్య సంతానం. కుటుంబ సమస్యల నేపథ్యంలో హిమబిందు భర్తకు దూరంగా తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పుట్టిన ఊరు బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లి గ్రామంలో ఉంటూ అనంతపురంలోని అనంత విద్యా నికేతన్‌లో ఉపాధ్యా యురాలిగా పనిచేస్తోంది. పాఠశాలలకు సంక్రాంతి సెలవులు వదలడంతో గురువారం ఉదయం ఇద్దరు కుమార్తెలు, సమీప బంధువులు, తెలిసిన వారితో కలిసి విహార యాత్రపై పెన్నహోబిళ క్షేత్రానికి వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం క్షేత్రం గుండా పారే జలపాతాలవద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకొంటూ సరదాగా గడిపారు. ఇంతలోనే నీటి ప్రవాహంవద్ద కూర్చొనివున్న మహిత కాలుజారి నీటి పడిపోయి కొట్టుకుపోయింది. కాపాడాలని అరిచినా అక్కడ ఎవరూ స్పందించలేదని సమాచారం. నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన మహిత కొద్దిదూరంలో కనిపించగా బయటకు తీశారు. బాలికను ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఆటోలో ఉరవకొండ ఆసుపత్రికి వైద్యులు ఎంత శ్రమించినా బాలిక ప్రాణాలను కాపాడలేకపోగా ఆమె చనిపోయి చాలా సమయం అయివుంటుందని నిర్ధారించారు. దీంతో తల్లి హిమబిందు, చెల్లెలు కావ్య మృతదేహంపైపడి బోరున విలపించడం అందరినీ కలిచివేసింది. తన కుమార్తెలేని లోకంలో నేనూ ఉండనంటూ ఆత్మహత్య చేసుకుంటానని తల్లి హిమబిందు రోడ్డుపైకి పరుగులు తీయగా స్థానికులు అడ్డుకున్నారు. మృతి చెందిన మహిత అనంతపురంలోని అనంత విద్యా నికేతన్‌లో 9వ తరగతి చదువుతోంది. ఎస్ఐ టి.పి.వెంకటస్వామి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవపరీక్షల అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఎన్నికలొస్తేనే ఎమ్మెల్యే కేశవ్‌కు ప్రజలు గుర్తుకొస్తారు..!

### -గెలిచినా ఓడినా నిత్యం ప్రజల్లో ఉంటూ వస్తోంది విశ్వేశ్వరరెడ్డే

### -అన్ని పార్టీల్లోనూ నాయకులకు వయసైపోతోంది నేనే మీ నాయకుడిని

### -వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి

### -లత్తవరం తండాలో అట్టహాసంగా 'విజయ సంకల్ప యాత్ర'


విజయ సంకల్పయాత్రలో మాట్లాడుతున్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త : ఎన్నికలొస్తేనే ఎమ్మెల్యే శ్రీ పయ్యావుల కేశవ్‌కు ప్రజలు గుర్తుకొస్తారని మిలిగిన రోజుల్లో ఆయన కనబడకుండా పోతారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ఏడాది సమయం ఉందని ఇప్పుడు ఉరవకొండలో పార్టీ కార్యాలయం తెరిచారని మా తండ్రి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అలా కాదని గెలిచినా ఓడినా నిత్యం ప్రజల్లోనే ఉంటూ వస్తున్నారన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని లత్తవరం తండా గ్రామంలో గురువారం ఆయన 'విజయ సంకల్ప యాత్ర' నిర్వహించారు. వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉరవకొండ నుండి భారీ బైక్ ర్యాలీగా లత్తవరం తండా చేరుకోగా ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడళిలో నిర్వహించిన బహిరంగ సభలో వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ నేనే రాజకీయం మాట్లాడినా, విమర్శించినా చిన్నవాడు పెద్ద మాటలు మాట్లాడుతున్నారని టీడీపీ వారు గోతులు చించుకుంటుంటారని అలాంటపుడు ఎమ్మెల్యే కేశవ్ తన పేరును ప్రస్తావిస్తూ తాను బీఎల్ఓలతో ప్రైవేటు సమావేశాలు నిర్వహిస్తూ టీడీపీ ఓట్లను తొలగించమని సూచిస్తున్నానని కేంద్ర ఎన్నికల సంఘానికి ఎలా లేఖలు రాస్తారని ప్రశ్నించారు. నేను బీఎల్ఓలతో మీటింగులు పెట్టినట్లు నిరూపిస్తే ఇకపై రాజకీయాలే మాట్లాడనని సవాల్ చేశారు. గత ఎన్నికల సమయంలో ఉరవకొండలో పేదలకు దొంగ పట్టాలు పంపిణీ చేసిన కేశవ్ విశ్వేశ్వరరెడ్డి గెలిస్తే ఆ పట్టాలు లాక్కుంటారని దుష్ప్రచారం చేశారని పేదలకిచ్చింది దొంగపట్టాలు కాదని చెప్పగలరా అని ప్రశ్నించారు. విజయ సంకల్ప యాత్రతో టీడీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని నా మాటలకు వణకిపోతున్నారన్నారు. ఎన్ని పార్టీలు కలిసినా ఎన్ని మీడియా సంస్థలు అనుకూలంగా వ్యవహరించినా వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్, ఉరవకొండలో విశ్వేశ్వరరెడ్డి గెలుపును అడ్డుకోలేరన్నారు. సీయం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చారని చంద్రబాబులా మేనిఫెస్టోనూ పార్టీ వెబ్‌సైట్ నుంచికూడా డిలీట్ చేయలేదన్నారు. అన్ని పార్టీల్లో నాయకులకూ వయసైపోతోందని భవిశత్తు నాలాంటి వారిదేనన్నారు. ఈ సందర్భంగా వై.ప్రణయ్‌రెడ్డికు గిరిజనులు, వైసీపీ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్.అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ పి.చిట్టెమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, లత్తరవం సర ్పంచ్ పాలడుగు వంశీ, సీనియర్ నాయకులు యం.అశోక్‌కుమార్, సి.ఓబులేసు, ఏ.సి.ఎర్రిస్వామి, యం.బసవరాజు, లత్తవరం తండా వైసీపీ నాయకులు ఆర్.నాగరాజునాయక్ వెంకటేష్‌నాయక్ ప్రసాద్‌నాయక్ వెంకోబా నాయక్, ఎర్రిస్వామినాయక్, లక్ష్మన్ననాయక్, తులసీనాయక్ పాల్గొన్నారు.

## 302 క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

### - రెండు వాహనాలు సీజ్


అక్రమ రవాణా వాహనాలు సీజ్ చేసిన దృశ్యం

గుత్తి, జనవరి 12 ప్రభాతవార్త : గుత్తి - పత్తికొండ రహదారిలో బసినేపల్లి క్రాస్ సమీపంలో గురువారం విజిలెన్స్ మరియు ఎన్స్ ఫోర్స్‌మెం ట్‌శాఖ అధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించి 302 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు తరలిస్తున్న రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా వున్నాయి. విజిలెన్స్ డిఎస్పి వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో సిఐ వెంకటరమణ, డిసిటిఒ విజయలక్ష్మి, సిఎస్‌డిటి కంబక్కలు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక లారీతో పాటు టాటా పికప్ వ్యాన్‌ను స్వాధీనం చేసు కుని రేషన్‌బియ్యాన్ని సీజ్ చేశారు. గుత్తి, యాడికి పరిసరాల్లో రేషన్ బియ్యాని ్ని సేకరించి వాటిని కర్నాటక రాష్ట్రం బంగారుపేటకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ కేసులో నంద్యాల జిల్లా ప్యాపిలికి చెందిన శ్రీనివాసులు, యాడికి మండలానికి చెందిన నరసింహులు, గుత్తి మండలానికి చెందిన రామచంద్ర, వడ్డె నాగరాజులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. తదుపరి బియ్యం తరలిస్తున్న వాహనాలను గుత్తి పోలీసులకు అప్పగించారు.

## రాష్ట్రంలో సైకో జగన్ పాలనను తరిమి కొడుదాం

### -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం, జనవరి 12 ప్రభాతార్త : రాష్ట్రంలో సైకో పాలనను తరిమి కొడుదామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని వలస గ్రామం నందు గురువారం ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుండుమల తిప్పేస్వామితోపాటు జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, రాష్ట్ర వాల్మీకి సాధికారిత కార్యదర్శి తమ్మేదేపల్లి అనిల్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, రాష్ట్ర ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జున, డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపిటిసి శ్వేత నాగేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సమస్యలను ప్రజా సమస్యలు తెలుసుకోవడంతోపాటు మీస్డ్ కాల్డ్ రూపంలో టిడిపి పార్టీకి ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. అనంతపురం ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ పూల మాలలు వేసి నివాళుర్పించి టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం నందు మాజీ ఎమ్మెల్సీ మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల ఏర్పాటుతోనే సాధ్యమని జగన్ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని ఆరోపించారు. ప్రజల చేత ఓట్లు వేయించుకుని ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిలువ దోపిడి చేస్తున్నట్లు ఆరోపించారు. ప్రభుత్వం నవరత్నాల పేరిట ప్రజలకు మోసం చేస్తున్నట్లు అసహనం వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో కూడా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి ఆలంభించి అనేక పథకాలను రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గ్యాస్, పెట్రోల్, డిజల్ కరెంటు, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజల నుంచి భారీ స్థాయిలో స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నందు సీనియర్ నాయకులు నిరంజన్, రాధాకృష్ణ, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, గొల్లమారన్నపల్లి రామచంద్ర, మారుతి ప్రసాద్, స్టూడియో హనుమంతు, తమ్మీదేపల్లి హనుమంతరాయ, జిల్లా వాల్మీకి కన్వీనర్ మంజునాథ్, సర్పంచ్ ధనుంజయ్య, దాదాపీర్, వెంకటచలపతి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నవీన్‌కుమార్, నియోకవర్గ తెలుగు యువత ఉపాధ్య క్షులు రఘు, అమరాపురం పంచాయతీ కన్వీనర్ నాగరాజు, బూత్ కన్వీనర్ కుమార్, తిమ్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప, మాజీ సర్పంచ్ శకునప్ప, హనుమంతరాయ, ప్రకాష్, ఈరన్న, మాజీ డీలర్ శ్రీనివాస్, రామన్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలస ఆగ్రహారం గ్రామాలకు చెందిన వైకాపా పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

## అనారోగ్యంతో అశ్వర్థమ్మ మృతి


మృతుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న సవితమ్మ

రొద్దం, జనవరి 12 ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామానికి చెందిన టిడిపి సభ్యులు ఉప్పర సుబ్బరాయుడు భార్య అశ్వర్థమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, నియోకవర్గకమిటి అధ్యక్షులు చిన్నప్పయ్య, మాజీ సర్పంచ్ నేత్రావతి. మాధవనాయుడు, మాజీ ఎంపిపి నరసింహులు, బిసి సెల్ జిల్లా కార్యదర్శి వీరాంజినేయులు, తిరుపాల్ నాయుడు, క్రిష్టప్ప, అక్బర్ తిమ్మయ్య, అంజి, స్థానిక టిడిపి నాయకులు వెళ్లి మృతురాలు అశ్వర్థమ్మ భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ టిడిపి పార్టీ అండగా ఉంటుందని అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## సత్యసాయి జిల్లా రెడ్ కాస్ర్ సొసైటి చైర్మన్‌గా జి.యం శేఖర్ ఎన్నిక


జి.యం శేఖర్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు

రొద్దం, జనవరి 12 ప్రభాతవార్త : భారతీయ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ సత్యసాయి జిల్లా చైర్మన్ గా జియం. శేఖర్‌ను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గురువారం పెనుకొండలోని సర్వశెట్టి కల్యాణ మండపం నందు జిల్లా చైర ్మన్ జియం శేఖర్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శులు రవి, శంకర్, పవన్, తిప్పేస్వామి, మోహన్, కలిపి నరసింహులు, మనోహార్, ప్రకాష్, వేణుగోపాల్, సి. సురేష్ తదితరులు పాల్గొని పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం


గుర్తు తెలియని శవం

మడకశిర టౌన్, జనవరి 12 ప్రభాతవార్త : అనుమానస్పద స్థితిలో గుర్తు తెలయని మృతదేహం స్థానికులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. మండల పరిధిలోని కోడిగానివల్లి-పావంసానవల్లి గ్రామాల నడుమ అర్థాంతరంగానిర్మించి వదిలేసిన హంద్రీనీవా సాగునీరు బ్రిడ్జ కింద భాగంలో గుర్తు తెలియని శవం లభ్యమైంది. ఈ విషయం కాస్త సోషల్ మీడియాలో హాల్‌చల్‌కావడంతో స్థానిక సిఐ సురేష్‌బాబు, ఎస్సై నాగేంద్రప్పలు ఘటన స్థలానికి చేరుకుని ఆరా తీయడంలో నిమగ్నమయ్యారు. మృతుడి వయస్సు 50 సంవత్సరాలు పైబడి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహం వంటిపై గళ్ల ఎర్రచొక్కా, నల్లటి ప్యాంటును ధరించి ఉన్నారు. కాగా ఇటీవల సర్కిల్ పరిధిలో ఐదు మండలాల్లో కుటుంబ కలహాలతోనో లేదా ఇతరాత్ర సమస్యలతోనూ గొడవ పడో లేదా మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి వెళ్లినట్లు ఫిర్యాదులు అందాయని సిఐ సురేష్‌బాబు , ఐదు మండలాల పోలీస్‌స్టేషన్‌లో ఆరా తీశారు. ముఖ్యంగా మృతదేహం చేతులు, కాళ్లుకట్టివేసి గంతు నులిమి చంపేసినట్లు ప్రాథమిక ఆధారాలను బట్టి పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఒకవేళ కర్ణాటక ప్రాంతంలో మృతున్ని చంపివేసి కేసు తమపై రాకుండా పోలీసుల వ్యవస్థను సందిగ్ధంలో పడివేసే రీతిలో రాష్ట్రీయేతర ప్రాంతం నుంచి తీసుకువచ్చి శవాన్ని ఇక్కడ వేశారా అనేది కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా గత కొద్ది రోజులుగా ముఖ్యంగా అర్ధరాత్రి వేళల్లో కొత్త వ్యక్తుల కార్ల సంచారం అధికంగా ఉంటుందని ఇతర ప్రాంతాల్లో చంపేసి ఇక్కడికి తరలించార అన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ మృతుడు నియోజకవర్గ పరిధిజలోని వ్యక్తినా లేక కర్ణాటక ప్రాంత వాసినా అన్నది పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ఈశ్వరప్ప చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శంకర్‌నారాయణ


ఈశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

గోరంట్ల, జనవరి 12 ప్రభాతవార్త : గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని సింగిరెడ్డిపల్లిలో వైసిపి నేత ఈశ్వరప్ప కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గురువారం ఆయన నివాసానికి చేరుకుని ఈశ్వరప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి అండగా వుంటామని ఈశ్వరయ్య కుమారుడు గిరిధర్‌కు హామి ఇచ్చారు.

**సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ సి.జనార్ధన్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే :**


కానిస్టేబుల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ జనార్ధన్ కొన్ని రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ వారి నివాసానికి చేరుకుని సి.జనార్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సర్పంచు సరోజానాగేనాయక్, మేదర శంకర, శివారెడ్డి, రంగారెడ్డి, ఇదయతుల్లా, అప్పిరెడ్డి, మంజునాథ్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇన్‌చార్జ్ కమీషనర్‌గా శరత్‌చంద్ర నియామకం


ఇన్‌చార్జ్ కమీషనర్ శరత్‌చంద్ర

గుత్తి, జనవరి 12 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా శరత్‌చంద్రను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానికంగా ఇన్‌చార్జ్ కమీషనర్‌గా వ్యవహరిస్తున్న లక్ష్మీదేవిని అధికారులు రిలీవ్ చేసి తిరిగి అహుడాలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. దీంతో స్థానికంగా ఎఇగా పనిచేస్తున్న శరత్‌చంద్రను ఇన్‌చార్జ్ కమీషనర్‌గా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

## గుత్తిలో సంక్రాంతి సంబరాలు


సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

గుత్తి, జనవరి 12 ప్రభాతవార్త : పట్టణంలోని బిసి కాలనీ సమీపంలో వున్న శ్రీమేధ హైస్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. నేటినుండి సెలవులు కావడంతో ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. వారుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా భోగి వేడుకలు, రంగవల్లులతో అలరించారు. ఈ కార ్యక్రమంలో కరస్పాండెంట్ బషీర్, హెచ్ఎం సల్మా, మహేశ్వర్‌రెడ్డి, సుమిత్ర, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు


డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 12 ప్రభాత వార్త : స్వామి వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. పట్టణ శివారు లోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. స్వామివివేకానందుని బోధనలు, స్ఫూర్తిదాయక ఉపన్యాసాల గురించి వివరించారు. అదేవిధంగా గన్‌శ్యాం కంప్యూటర్స్ సంస్థ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతి వేడుకలను సంస్థ డైరెక్టర్ నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సంస్థ డైరెక్టర్ కేశవ బహుమతులు అందచేశారు. ఈ కార ్యక్రమంలో గేట్స్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ అరవింద్, సిద్ధేశ్వరరావు, రితీష్, తదితరులు పాల్గొన్నారు.

## గొట్కూరులో రైతును వెంబడించిన చిరుత..!

### -చీనితోటకు నీరు పెడుతుండగా ఘటన

### -భాయందోళనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు


గొట్కూరు కటువపై కనిపిస్తున్న చిరుత (వృత్తంలో)

ఉరవకొండ, జనవరి 12 ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలోని కూడేరు మండలం గొట్కూరు గ్రామంలో రైతును చిరుతపులి వెంబడించిన ఘటన గురువారం ఉదయం చోటు చేసుకొంది. గ్రామానికి చెందిన రైతు చెన్నారెడ్డి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే.. చెన్నారెడ్డి తన చీనితోటలోని చెట్లకు మోటారు ఆన్‌చేసి డ్రిప్‌ల ద్వారా నీటిని అందిస్తుండగా సమీపంలోని కటువపైన కూర్చొనివున్న చిరుత అతన్ని గమనించింది. వెంటనే కటువ దిగి అతని వైపుకు రావడాన్ని చూసిన రైతు అక్కడి నుండి పరుగులు పెట్టగా చిరుత అతన్ని కొద్దిరూపం వెంబడించింది. దీంతో అతను గ్రామంలోకి వెళ్లి విషయాన్ని అందిరికీ తెలియజేయగా గ్రామస్థులు తోటవద్దకు చేరుకోగా చిరుత కటువపైకి వెళ్లిపోయినట్లు సమాచారం. చిరుత చాలా కాలంగా ఇక్కడ కనిపిస్తోందని పొలాలకు వెళా ్లలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని రైతులు వాపోతున్నారు. చిరుత దాడులకు తెగబడే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చిరుతను బంధించడానికి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. కాగా మధ్యాన్నం అటవీశాఖ సిబ్బంది కొందరు గ్రామానికి చేరుకొని చిరుత సంచరిస్తున్నట్లు చెబుతున్న ప్రదేశాన్ని పరిశీలించి బాధిత రైతు చెన్నారెడ్డితో వివరాలు సేకరించినట్లు సమాచారం. చిరుతను బంధించడం తమ చేతుల్లో లేదని తిరుపతి అధికారులకు నివేదిక పంపుతామని చెప్పినట్లు సమాచారం.

07ATP12_07ATP12.qxd 12-01-2023 PM 10:35 Page 1



## ఎబివిపి ఆధ్వర్యంలో శోభాయాత్ర



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జనవరి 12 ప్రభాతవార్త**

స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో శోభాయాత్రను నిర్వహించారు. ముందుగా ఈ శోభాయాత్రను డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, పట్టణ సిఐ ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు. వివేకానందుని పాటలతో వేషధారణతో శోభాయాత్ర కొనసాగింది. ఈ శోభాయాత్ర దారి పొడవునా స్థానికులు పూలు చల్లుతూ స్వాగతించారు. వివేకానందుని జీవితం ఆదర్శమని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచంలోని పాశ్చాత్య దేశాలకు తెలియచేసినటువంటి మహోన్నత వ్యక్తి అని ఎంఇఒ నాగరాజు, పాఠశాలల కరస్పాండెంట్లు కొనియాడారు. ఎబివిపి సంఘటన మంత్రి చిన్నాశ్రీరామ్ మాట్లాడుతూ స్వామివివేకానంద లాంటి దేశభక్తులను ఆదర్శంగా తీసుకుని వివేకానందుని మాటను ఎబివిపి బాటగా తీసుకుని విద్యారంగ సమస్యలు పరిష్కరించడం కోసం పనిచేస్తుందన్నారు. జిల్లా కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ స్వామివివేకానంద కోరుకున్నటువంటి ఇనుప కండరాలు ఉక్కు నరాలు, వ జ్ర సంకల్పం కలిగిన మనసు, శరీరం వున్న వ్యక్తులుగా విద్యార్థులు తయారు కావాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు రాజు, భాగ్ కన్వీనర్ భూపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మవాణి హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**తాడిపత్రిఅర్బన్, జనవరి 12 ప్రభాతవార్త**



సాంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

పట్టణంలోని పద్మ వాణి హైస్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ కరస్పాండెంట్ జి.నాగపీరయ్య మాట్లాడుతూ మా చిన్ననాటి తనంలో పండుగలంటే ఎక్కడెక్కడి నుండో బంధువులు ఇంటికి వచ్చేవారని, రకరకాల పిండివంటలతో ఇళ్లంతా సందడిగా బంధువుల చేరికతో పండుగను ఆసాంతం ఎంతో సంతోషంగా జరుపుకునే వాళ్లమన్నారు. ప్రస్తుతం మన తెలుగు పండుగలు ఎన్నో వచ్చి పోతున్నాయని ఇప్పటికీ పూర్వం రోజుల్లో మాదిరిగా కాక పోయినా మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకుంటున్న అందరిని అభినందించాల్సిన అవసరం వుందన్నారు. చిన్ననాటి నుండి పాఠశాలల్లో ఇలాంటి పండుగలను గుర్తు చేసుకుంటూ ముందస్తుగా ఆయా పండుగల సంబరాలను నిర్వహించడం వల్ల భవిష్యత్తులో ఎన్నో తరాల పాటు మన పండుగలను జరుపుకునే అవకాశం వుంటుందన్నా రు. వీటి వల్ల మన తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు కలలను కాపాడుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్య క్రమాలు, ఆటపాటలతో అలరించిన చిన్నారులను ఆయన అభినందించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు కరస్పాండెంట్ జి.నాగపీరయ్య బహుమతులు అందచేశారు.

## మే ఐ హెల్ప్ యు ఆధ్వర్యంలో రక్తదానం





రక్తదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

**యాడికి, జనవరి 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నివాసం వుంటున్న జూటూరు నారాయణరెడ్డికి బైపాస్ సర్జరీ కారణంగా కర్నూల్‌లోని మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అతనికి అత్యంత అరుదుగా లభించే బి నెగటీవ్ నాలుగు యూనిట్ల రక్తం కావాలని వైద్యులు తెలిపారు. కోనఉప్పలపాడు గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు సిద్దవటం తిరుమలరెడ్డిని సంప్రదించడంతో ఫౌండేషన్ సభ్యులు యాడికి గ్రామానికి చెందిన మస్తాన్, క్రిష్టిపాడు గ్రామానికి చెందిన సిద్దవటం భాస్కర్‌రెడ్డి ఇద్దరికి విషయం తెలపడంతో యాడికి నుండి వెళ్లి కర్నూల్‌లోని అక్షయ బ్లడ్‌బ్యాంకులో బి నెగటీవ్ రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో అశోక్, హేమంత్ పాల్గొన్నారు. రక్తదానం చేసిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు జూటూరు నారాయణరెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వృద్ధాశ్రమానికి మంచం వితరణ

**యాడికి, జనవరి 12 ప్రభాతవార్త**



ఆశ్రమానికి మంచం అందచేస్తున్న భూపతిరాజు

మండలంలోని రాయలచెరువు గ్రామం లోని లీలావతి వృద్ధాశ్రమానికి గురువారం కానిస్టేబుల్ మహేంద్రభూపతి రాజు ఇనుప మంచం వితరణగా అందచేశారు. తన తండ్రి జ్ఞాపకార్థం వృద్ధాశ్రమానికి మంచం అందచేసినట్లు ఆయన తెలిపారు. గత కొంత కాలంగా భూపతిరాజు యాడికి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఒకవైపు ఉద్యోగ నిర్వహణ చేస్తూనే మరో వైపు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న భూపతిరాజు ఈ మధ్య కాలంలో ఆయన సేవలకు మెచ్చి అనంతపురం జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, విక్రమ్ పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



అనంతపురం నగరంలోని ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతి వేడుకలు సంస్థ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు దీప్‌కిరణ్ రెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చాందిని, రేణుక, శిరీష, జగదీష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది బైండోవర్

**యల్లనూరు, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలో గతంలో కోడిపందేల్లో పాల్గొన్న 10 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి జూదాలు నిర్వహించకూడదని ముందుస్తుగా వారిని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి సమక్షంలో బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సాగుభూమిలేని పేదలకు భూమి కేటాయించాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యల్లనూరు, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలో సాగుభూమి లేని పేదలకు 8వ విడత భూపంపిణీలో ప్రతి కుటుంబానికి 5 ఎకరాల చొప్పున సాగుభూమి కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, అధ్యక్షులు ఎస్.సూరిల ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్ర ం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూమిలేని పేదలు ఎంతో మంది వున్నారన్నారు. మండలంలో పేదలైన దళితులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు సాగుభూమి లేక రైతుల భూమిలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. భూమిలేని నిరుపేదల గుర్తించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాల చొప్పున సాగుభూమి కేటాయించాలన్నారు. రేషన్‌షాపు ద్వారా 14 రకాల నిత్యావసరసరుకులు అందచేయాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఓబులేసు, నాయకులు మునేంద్ర, ముని, లక్ష్మినారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుల పెద్దయ్య, రామాంజినేయులు, రమేష్, వెంకట్‌చౌదరి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరుకోనలో తిరుప్పావైసేవ

**తాడిపత్రిరూరల్, జనవరి 12 ప్రభాతవార్త**



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథ స్వామిని అలంకరించిన దృశ్యం

మండలంలోని ఆలూరుకోనలో గురువారం తిరుప్పావైసేవను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకం, సహస్ర తులసిదళార్చన, నివేదన, శాత్తుమొరై, మహామంగళహారతి తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఛైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## రైతులకు భూ రీసర్వేపై అవగాహన



రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన దృశ్యం

**యాడికి, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని గుడిపాడు గ్రామ సచివాలయంలో ఆర్డీఒ రవీంద్ర ఆధ్వర్యంలో రైతులకు భూ రీసర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ తమ భూముల రెవెన్యూ అధికారులు నిర్వహించిన రీ సర్వే కొలతలు, బౌండరీ రాళ్లు తదితర వాటి గురించి స్థానిక రెవెన్యూ అధికారులను మెచ్చుకున్నారు. అంతకుమునుపు సచివాలయంలో పలు రికార్డులను పరిశీలించి సచివాలయం ఉద్యోగులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ అలెగ్జాండర్, రీసర్వేతహశీల్దార్ రాజ్‌కుమార్, ఆర్ఐ ఆనంద్‌బాబు, విఆర్ఒ కుళ్లాయప్ప, గ్రామసచివాలయం సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మాదినేని మృతి



కృష్ణమోహన్ (ఫైల్‌ఫోటో)

**తాడిపత్రిఅర్బన్, జనవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని తేరన్నపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మాదినేని కృష్ణమోహన్ గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డిలు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మాదినేని కృష్ణమోహన్ భౌతికదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ మాదినేని కృష్ణమోహన్ మృధు స్వభావి అని, ఆయన హఠాన్మరణం ఎంతో బాధ కలిగించిందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు.

### తెలుగు యువత ఆధ్వర్యంలో

## స్వామి వివేకానంద జయంతి



స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కావడి ప్రవీణ్‌కుమార్

**తనకల్లు, జనవరి 12, ప్రభాతవార్త:**

స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా తనకల్లు తెలుగు యువత అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, ప్రదాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్‌లు స్వామీ వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామీ వివేకానంద 1863 జనవరి 12వ తేదిన జన్మించారని, రామకృష్ణపరమ హంస శిష్యుడు, వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు, హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తి రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు, భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్‌లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉందన్నారు. గురువు కోరిక మేరు అమెరికా వెళ్ళి అక్కడి హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారన్నారు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టి ఎంతో మంది అతనికి శిష్యులయ్యారన్నారు. పాశ్చాత్య దేశాలలో అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి స్వామీ వివేకానంద అన్నారు. తూర్పుదేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో 1893లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోనూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారన్నారు. 39ఏళ్ళ వయస్సులోనే మరణించారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, పులి మహేష్ పాల్గొన్నారు.

## చంద్రన్న రాజ్యంతో అమావాస్య చీకట్లు కనుమరుగు

- చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణే జగన్ ఓటమికి నాంది
- ప్రజలు కష్టనష్టాలు తొలగాలంటే టిడిపి అధికారంలోకి రావాలి
- ఇదేంఖర్మలో స్పష్టం చేసిన పల్లె



ఇదేం ఖర్మ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, జనవరి 12, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజలకు ముసురుకున్న అమావాస్య చీకట్లు కనుమరుగవ్వాలంటే చంద్రన్న రాజ్యం తప్పక రావాలని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి పిలుపు నిచ్చారు. ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం ఇనగళూరు పంచాయితీ కేంద్రంతో పాటు శెట్టివారిపల్లి, రామిరెడ్డిపల్లి, బోడేద్దులవారిపల్లి, గాజుకుంటపల్లి గ్రామాలల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పల్లెకు ప్రతి గ్రామంలోనూ పల్లె వాసులు నీరాజనాలు పట్టి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారి కష్టనష్టాలను తెలుసుకుని వారికి నేనున్నానంటూ భరోసా కల్పించారు.

అనంతరం పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు వస్తున్న ప్రజాదరణ చూసి ముఖ్యమంత్రి జగన్‌కు ఓటమి పోభియా పట్టుకుందని యద్దేవా చేశారు. ప్రజల కష్టాల నష్టాలు తొలగిపోయి కంటి నిండా నిద్ర పట్టాలంటే మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు పగ్గాలు చేపడితే రాష్ట్రం సుభిక్షంగాను సురక్షితంగా ఉంటుందని పల్లె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత వైసిపి పాలనలో అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురై అధికార పార్టీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగే పరిస్థితులు దాపురించాయని పల్లె ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇష్టానురీతిగా అవగాహనలేని పాలన సాగిస్తూ రాష్ట్ర భవిష్యత్తును అందకారంలోకి నెట్టివేశాడన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు ఎక్కడ సభలు సమావేశాలు నిర్వహించిన ప్రజలు పోటెత్తడంతో అది చూసి ఒర్వలేక చీకటి జీవోలను తీసుకువచ్చి అడ్డుకోవడం సమంజసమేనా అని ప్రశ్నించారు. జగన్ చేస్తున్న అరాచకాలు ఆగడాలు ఎక్కడ బయటపడతాయోనన్న ఉద్దేశ్యంతో ఇలాంటి జీవోలను తీసుకువచ్చి టిడిపికి వస్తున్న జనాధరణకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుత జగన్ పాలనలో అన్ని వర్గాలు నడిసంద్రంలో నావకోసం ఎదురు చూసే పరిస్థితులు దాపురించాయన్నారు. ఆ నడిసంద్రంలో నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, టిడిపి నాయకులు రాజారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, అంజన్‌రెడ్డి, దారా నాగేంద్ర, చాకివేల శ్రీనివాసులు, రామానాయుడు, షాను, చాంద్‌బాష, అబ్లు, వెంకటరమణ, సాంబశివారెడ్డి, కుమార్‌రాయల్, మస్తానమ్మ, చలపతి, గిరినాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జీవో నెం.1 సస్పెండ్ జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు....**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన చీకటి జీవోను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున ్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఇదేంఖర్మ కార్యక్రమంలో స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీలు రోడ్లపై చేస్తున్న ర్యాలీలు, రోడ్‌షోలు, సభలు సమావేశాలకు విశేషమై జనాధరణ చూసి ఒర్వలేక అధికార పార్టీ ప్రభుత్వం తెచ్చిన పైశాచికమైన జీవోపై హైకోర్టు చేసిన సస్పెన్షన్‌ను ప్రజలు స్వాగతిస్తూ తమ హర్షాన్ని వెలిబుచ్చడాన్ని జగన్ ప్రభుత ్వం గుర్తెరిగి గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పల్లె హితవు పలికారు. ప్రజా తీర్పుకు ఎంతటివారైనా తలవంచక తప్పదని పల్లె తెలిపారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

**గాండ్లపెంట, జనవరి 12, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగను పురష్కరించుకొని గ్రామాలలో కోడి పందెలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మల్లికార్జురెడ్డి పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఉత్తర్వుల మేరకు గురువారం మండలంలోని మలమీదపల్లి, సామచేనుబైలు గ్రామాలను ఎస్ఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండుగ పేరుతో ఎవరూ కూడా కోళ్ళ పందెలు మరియు పేకాట లాంటి అసాంఘీక కార్యక్రమాలు నిర్వహించరాదని, ఎవరైనా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ జూదానికి దూరంగా ఉండి, పండుగను సంతోషంగా జరుపుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది భాస్కర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌రెడ్డిని పరామర్శించిన తెలుగు యువత అధ్యక్షులు



భాస్కర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ప్రవీణ్‌కుమార్

**తనకల్లు, జనవరి 12, ప్రభాతవార్త:**

శబరిమల యాత్రకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భాస్కర్‌రెడ్డి బెంగళూరు హసమత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్ గురువారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. కుటుంభ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.

## వ్యక్తి డిపిపై పడి విద్యుత్‌షాక్‌కు గురి

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 12 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణం కోటా వీధిలోని స్థానిక గర్ల్స్ హై స్కూల్ వద్ద కరెంటు డిపిపైన పడి వ్యక్తి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే గుర్తించి కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యం అనంతరం బాధితున్ని మెరుగైన వైద్యం కసం అనంతపురం ప్రభుత్వా సుపత్రికి తరలించారు.



డిపిపై పడి విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తి

## కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

-ఆదర్శ పాఠశాలలో విధ్యార్థులకు ముగ్గుల పోటీలు

-బహుమతులు ప్రదానం చేసిన ఎంపిపి, ఎంఈఓ



బహుమతులు అందజేస్తున్న ఎంపిపి, ఎంఈఓ

**గాండ్లపెంట, జనవరి 12, ప్రభాతవార్త:**

విద్యార్థులు కష్టపడి చదివితే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపిపి జగన్‌మోహన్, యంఈఓ కృష్ణనాయక్‌లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలో సంక్రాంతి ముగ్గుల పోటీలను గురువారం కరస్పాండెంట్ కే.మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కృష్ణానాయక్, ఎంపిపి జగన్‌మోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విభిన్న రూపాలలో విధ్యార్థులు వేసినటువంటి ముగ్గులను ఎంఈఓ బి. కృష్ణానాయక్, ఎంపిపి జగన్‌మోహన్‌లు పరిశీలించారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగను ప్రతిబింబిచేలా విద్యార్థులు వేసి ముగ్గులను వారు పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిపి, ఎంఈఓలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు చక్కగా ముగ్గులు వేశారని, పాఠశాలలో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొందని కొనియాడారు. అలాగే పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు రాబోవు పబ్లిక్ పరీక్షలలో కష్టపడి చదివినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. కావున ప్రతి విద్యార్థి బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ముగ్గుల పోటీలలో మొదటి బహుమతికి ఎంపికైన పూర్ణచంద్రిక అనే బాలికకు ఎంపిపి బహుమతిని అందజేశారు. అలాగే రెండవ, మూడవ బహుమతులకు ఎంపికైన జుబేరియా, శృతిలకు కూడా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం మల్లికార్జున, ఉపాధ్యాయులు బివి రమణారెడ్డి, మహబూబ్ బాషా, నజీర్‌ఖాన్, రాజశేఖర్‌రెడ్డి, మహబూబ్ భాషా, నజీర్ ఖాన్, రాజశేఖర్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, బి. రవీంద్రనాయక్, వైసిపి నాయకులు బిసి సెల్ నరసింహగౌడ్, ఎంపిటిసి మహమ్మద్ ఇక్బాల్, సర్పంచ్‌లు గజ్జల సిద్దారెడ్డి, యూనస్, బిజెపి మండల అధ్యక్షులు ఆనంద్, కోఆప్షన్ సికిందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందుత్వాన్ని మంటగలుపుతున్న వైసిపి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**ముదిగుబ్బ, జనవరి 12 ప్రభాతవార్త**

హిందుత్వాన్ని మంటగలుపుతూ వైసిపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు హిందూ వ్యతిరేక నిర్ణయాలపై నిరసనగా గురువారం బిజెపి నాయకులు సోముల ప్రకాష్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ తహశీల్దార్ నాగేంద్రకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం క్రిస్టియన్ మతానికి ప్రాధాన్యత ఇస్తూ 130 కోట్ల మంది భారతీయులకు వ ్యతిరేకంగా జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తన నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల ఆరాధ్యదైవమైన తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం భూతలవైకుంఠంగా హిందువులు కొలిచే వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఒక వ్యాపార కేంద్రంగా మారుస్తూ దైవసన్నిధిలో కులాలు, మతాలకు అతీతంగా వసతులు కల్పిస్తున్న తిరుమల దేవస్థానాన్ని వైసిపి ప్రభుత్వం వ్యాపారకేంద్రంగా మారుస్తోందన్నారు. తిరుమల కొండపై కులమతాలకు అతీతంగా వసతులు కల్పిస్తున్న దేవస్థానాన్ని మతాలకుంపటిలో కలిపేస్తూ సామాన్యులకు వసతి కల్పించడంలో వైసిపి ప్రభుత్వం తీసుకుంటున్న నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. రోజు లక్షలాది మంది దర్శించే తిరుమల తిరుపతిని అదేవిధంగా శ్రీశైలం మల్లన్న దేవస్థానాన్ని కూడా మతప్రబోధాలను పెంచిపోషిస్తూ హిందువులను కించపర్చడం సైకో సిఎంకు తగదన్నారు. ప్రస్తుత దేవస్థానాల్లో పెంచిన వసతి రూముల అద్దెలను వైకాపా నాయకులు తన ఖాతాల్లో సొమ్ము స్వాహా చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి చర్యలకు ప్రభుత్వం పాలుపడుతోందన్నారు. ఇప్పటికైనా తన నిరంకుశపాలనకు స్వస్తి చెప్పాలని లేదంటే ఆరాధ్యదైవమైన వేంకటేశ్వరుని కనుసన్నుల్లో మాడిమసైపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా అధ్యక్షులు చాంద్‌బాష, పసుపులేటి వెంకటేష్, నారాయణస్వామి, ఆంజనేయులు, మొలకల రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

**కదిరి, జనవరి 12 ప్రభాతవార్త**

భారతదేశ ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో భారతదేశ ఔనత్యాన్ని, ఐక్యతను సోదరభావాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఆయన ఆదర్శలను మార్గ దర్శకంగా తీసుకుని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే పిఎస్‌సి మెంబర్ తలుపుల గంగాధర్, బిజెపి నాయకులు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్.ఆంజినేయులు, చలపతి, గోవర్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి సంక్రాంతి సంబరాల పోటీలు



హరినాథ్‌రెడ్డి

**నల్లచెరువు, జనవరి 12, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎం.అగ్రహారంలో శుక్రవారం నుండి 2 రోజుల పాటు సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని మండల వైసిపి యువనాయకులు సానే హరినాథ్‌రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ నుండి సూర్యుడు తన దిశను మార్చుకొని దక్షిణ దిశకు మారుతున్న తరుణంలో ఉత్తరాయణమునకు ప్రారంభమైన శుభ దినమును సంక్రాంతి అంటారని, మానసిక ఉల్లాసం కోసం జరుగు క్రీడా పోటీలు స్నేహ పూరిత వాతావరణంలో జరుగుతాయని గ్రామంలోని యువకులు అందరూ పాల్గొనాలని తెలిపారు.

